

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు 8


## వంద మంది విద్యార్థులకు ఉచిత ఇంజనీరింగ్ విద్య

**- మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక - సొంత నిధులతో విద్య వ్యాప్తి**
**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** వంద మంది పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా అందిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ నగరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉండి, చదువుకోవడానికి స్థోమత లేని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా మహబూబ్ నగర్ నగరంలోని GK INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY కళాశాల లో మేనేజ్మెంట్ కోటాలో 100 మంది విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించి, తన సొంత నిధులతో ఇంజనీరింగ్ విద్యను చదివించినున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలని 18 నెలలుగా పాజిటివ్ దృక్పథంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు లా కళాశాలలను మంజూరు చేయించుకోవడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ్శీస్సులతో మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాల సైతం మంజూరు కావడం జరిగిందని, ఆలాగే మైనారిటీ విద్యార్థుల కోసం కూడా జికే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ను ముఖ్యమంత్రి గారిని ఒప్పించి మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్, స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా అభివృద్ధి చేయాలని తాను తాపత్రయం పడుతున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. అందులో భాగంగా నగరంలోని రైల్వేస్టేషన్ దగ్గర టాస్క్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించామని, అలాగే ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇప్పించేందుకు అమరరాజా బ్యాటరీ కంపెనీ వారితో మాట్లాడి ఈ మధ్యనే అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను దివిటిపల్లి లోని ఐటి పార్క్ ఆవరణలో ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మొదటి విడుతగా అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు మూడు కోర్సులను ప్రవేశపెట్టి, ప్రారంభించుకోవడం జరిగిందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి 200 మంది విద్యార్థులు అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నుంచి నైపుణ్య శిక్షణ పొందుతారని ఆయన చెప్పారు. జికే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో రాబోయే నాలుగు ఐదు సంవత్సరాలలో వివిధ కోర్సుల్లో పదివేల మంది విద్యార్థుల వరకు చేరవచ్చని, అంతే కాకుండా పెద్ద ఎత్తున వివిధ పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు సైతం మన మహబూబ్ నగర్ నగరానికి వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు ఇలాంటి సామాజిక కార్యక్రమంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ , సిజె బెనహర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

**పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ నిర్వాసితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన ఊట్కూరు మండలం బాపూర్, దామరగిద్ద మండలం బాపన్ పల్లి,నారాయణపేట మండలం పేర పళ్ళ, కౌరంపల్లి శివారులోని దాదాపు 71 మంది రైతులకు చెందిన 51.36 ఎకరాల భూమికి సంబంధించిన 7 కోట్ల 7 లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో రామచందర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూనిర్వాసితులు నిరాశ చెంద వద్దని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామరగిద్ద విండో అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, నారాయణపేట, దామరగిద్ద, ఊట్కూరుతహాసిల్దార్లు అమరేంద్ర కృష్ణ, తిరుపతయ్య, చింత రవి, ఆర్డిఓ ఆఫీస్ డీ.టీ. బాల్ రాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి చెప్పి... సహజ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలి...

**- విద్యార్థుల విద్యాసామర్థ్యాలను తెలుసుకొని ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలి...**
**- టెన్త్ లో జిల్లా మొత్తం 100% ఉత్తీర్ణత సాధించాలి...**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలని, సహజ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం పానగల్ మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. డిఇఓ తో కలిసి పాఠశాలలో గత ఏడాది పాస్ పర్సంటేజ్ ను, ఈ ఏడాది విద్యార్థుల పర్ఫామెన్స్ కు సంబంధించిన రిపోర్టులను తెప్పించుకొని పరిశీలన చేసి ఈసారి ఒక్కరు కూడా ఫెయిల్ అవ్వకుండా జాగ్రత్తగా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి అందులో వెనుకబడిన విద్యార్థులకు ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. విద్యార్థులకు టైం టేబుల్ ఏర్పాటు చేసి దాని అనుగుణంగా శిక్షణ ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, హెడ్సెట్ లు , ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని సూచించారు అనంతరం పదో తరగతి గదిని సందర్శించి



విద్యార్థులకు గణితానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను వేసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పి సహజంగా ఆలోచన పద్ధతిని పెంపొందించుకోవాలని తద్వారా విషయాలను సులువుగా అర్థం చేసుకోగలమని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల శక్తిసామర్థ్యాలను తెలుసుకొని వారి సామర్థ్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే రోజుల్లో 100% పాస్ అయ్యే విధంగా సన్నద్ధత చేయాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చెత్త కుప్పలో ఉపాధ్యాయుడు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని చిన్నధన్వాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పి. రవిచందర్‌ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, పాఠశాల సమయాల్లో మద్యం సేవించడం, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించడం వంటి తీవ్రమైన ఆరోపణలు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు విద్యతో పాటు మంచి విలువలను నేర్పించాల్సిన వారే నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అత్యంత కీలక బాధ్యత ఉపాధ్యాయులదేనని, అలాంటి వారు విధుల్లో నిర్లక్ష్యం, పాఠశాలలో మద్యం సేవించడం విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యాయులు తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తమ విధులను నిర్వర్తించాలి అని అన్నారు.



చెత్త కుప్పలో ఉపాధ్యాయుడు

సూర్య
www.suryaa.com
గురువారం
14 ఆగష్టు 2025

## ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ల కు కృతజ్ఞతలు తెలిపిన మాలమహానాడు నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని 16వ వార్డు బోయపల్లి లో మాల కమ్యూనిటీ హాల్ భవనం ఏర్పాటు చేయడం పట్ల జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరీ వెంకటస్వామి ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి, మూడా చైర్మన్ కే లక్ష్మణ యాదవులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సమస్య వస్తే చర్చించుకోవడానికి చాలా ఇబ్బంది ఉన్న మాకు కమ్యూనిటీ హాల్ భవనము కావాలని కోరిన వెంటనే స్థలం కేటాయించడం సంతోషమని తెలిపారు. స్థలంతో పాటు ముడా చైర్మన్ తో చర్చించి భవన నిర్మాణానికి 20 లక్షలు రూపాయలు మంజూరు చేసి ఇచ్చినందుకు కులం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో డా” బిఆర్ అంబేద్కర్ మాల భవన్ నిర్మాణ కమిటీ చైర్మన్- బ్యాగరి వెంకటస్వామి,కో చైర్మన్లు- పత్తి చెన్నయ్య, మహేందర్, దర్పల్లి రాజు, యువజన నాయకులు కాడం రాములు, గాజ రమేష్, రామ్మూర్తి, హరీష్, శివకుమార్, పురుషోత్తం, మురళి, మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్, మాజీ కౌన్సిలర్ మోతిలాల్, అబ్దుల్ హక్, దేవేందర్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణపై సామూహిక ప్రతిజ్ఞ



**పాలమూరు మేజర్ న్యూస్:** “నాశ ముక్త్ భారత్ అభియాన్” 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎస్పీ.డి. జానకి బుధవారం మహబూబ్నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ ఎం జె పి పాఠశాల ఆవరణలో మాదక ద్రవ్యాల వినియోగం నిర్మూలనపై సామూహిక ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ. డి. జానకి మాట్లాడుతూ, యువతను మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని, సమాజం మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించాలంటే కుటుంబం, విద్యాసంస్థలు, పోలీస్ శాఖ కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది, సురక్ష పోలీసు కళాబృందం, షీ టీం, మానవ అక్రమ రవాణా నిరోధక బృందాల సభ్యులు పాల్గొన్నారు. అంతకన్నా ముందే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్బి డిఎస్పి రమణా రెడ్డి, ఏ ఆర్ డి. ఎస్పీ లు శ్రీనివాసులు, ఏవో రుక్మిణి భాయి, ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిపిఓ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం



**పాలమూరు మేజర్ న్యూస్ :** అమెరికా సామ్రాజ్యవాదాన్నికి వ్యతిరేకిస్తూ బుధవారం సిఐటియు, ఎఐటియుసి, బి కే యం యు, ఏఐఏడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ లను దగ్ధం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎన్ కురుమూర్తి, కిల్లె గోపాల్,పి సురేష్, సత్యనారాయణ రెడ్డి,భార్గవి మాట్లాడారు. భారతదేశాన్ని ఆర్థికంగా నష్టపరిచే ఆంక్షలు విధానాలను ట్రంపు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విదేశాంగ విధానంపై మోడీ అమెరికా కు జవాబు చెప్పాలని, కార్మిక, రైతు వ్యతిరేక లేబర్ కోడ్లు ,నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయా కార్మిక సంఘాల నాయకులు ఖమర్ అలి ,వర్ధగాలన్న,చంద్రకాంత్, రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, హనుమంతు, ఆది విష్ణువర్ధన్, గోపాల్ నాయక్, మొగులన్న, అంజి సుందర్, నాని, పద్మావతి ,ఇందిర, బుచ్చన్న, జాంగిర్ పాల్గొన్నారు.

## 19 నుండి మేడ్చల్ లో సిపిఐ రాష్ట్ర 4 వ మహాసభలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ పట్టణంలోని సురవరం వెంకట రామిరెడ్డి భవన్ లో ఈనెల 19 నుండి 22తేదీ వరకు సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాలకిషన్ తెలిపారు. బుధవారం సిపిఐ రాష్ట్ర 4వ మాసభల పోస్టర్ లను ఆ పార్టీ నాయకులు పద్మావతి రాము సురేష్ నరసింహ ల తో కలసి ఆవిష్కరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్వతంత్ర విధులకు భంగం కలిగిస్తూ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని, ఎన్నికల కమిషన్ పై ఒత్తిడి పెంచి ఓటర్లను తొలగిస్తుందని తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ ఓటర్లుగా గుర్తించి, ఓటరు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భార్గవి,చాంద్ భాషా,సత్యనారాయణ రెడ్డి,మెట్టు మహేష్,పట్టణ సహాయ కార్యదర్శి ఆనంద్, శ్రీను, సుందర్ రాజ్, ఏఐటీయూసీ పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకైన “అవనిశ్రీ” కలం.

- కళాకారుడి కుటుంబం నుండి కవిగా ప్రస్థానం.
- వారసత్వంగా వచ్చిన “సాహిత్యమే” తనలో ఉన్న కళా నైపుణ్యం.
- కలం వెనుక కన్నీటి కథలు ఎన్నో..!
- ప్రజాకవి అవనిశ్రీ తో ఇంటర్వ్యూ..



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రస్తుత జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలో ఇప్పటికీ సరైన రోడ్డు సౌకర్యం లేని దాసరిపల్లి అనే మారుమూల గ్రామంలో కడుపేద కుటుంబంలో కురసట్టి మెకానిక్ బోడన్న,సవరమ్మ దంపతుల సంతానమైన కురసట్టి వీరేశం “అవనిశ్రీ” కలం పేరుతో బీదబిక్కి ప్రజల గొంతుకై తన కలాన్ని చర్నకోలగా ఝులిపిస్తున్న యువ ధిక్కార కవి. యాడాది మొత్తానికి యాభై రూపాయలకే జీతమున్న ఇంట్లో ఒక పెద్ద మనిషి మాటలకు ప్రభావితుడైన తండ్రి ఎలాగైనా తన కొడుకును ప్రయోజకున్ని చేయాలన్న తపనతో తను అర్ధాకలితో పడుకున్నా పిల్లాడి చదువును మాత్రం అశ్రద్ధ చూపలేదు. తండ్రి రంగస్థల కళాకారుడు, అన్న కూడా మంచి కళాకారుడు అవ్వడంతో ఇంట్లో పాటలు, సాహిత్యం ఇబ్బడిముబ్బడిగా దొరకడంతో పాటు ఇంట్లో ఉన్న రేడియోలో వచ్చే పాటలు, సమకాలీన అంశాలను ఇంట్లో ప్రధాన చర్చగా జరుగుతుండేవి. ఊరు పక్కన ఎత్తైన గుట్టలు, కొండలతో విస్తరించిన అటవీ ప్రాంతంతో బాల్యం అద్భుతమైన రీతిలో గడిపిన ప్రభావంతో పల్లె జీవితం అంటే పులకించిపోయే మనస్తత్వం మట్టి వాసనలు అంటే తపించిపోయే తనం ఒంటపట్టింది. వ్యవసాయంలో కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడానికి కూలి పనులు చేసుకుంటూ చదువుకుంటున్న సమయంలోనే ఊరూరా తిరుగుతూ ఆట పాటలు నాటికలతో ప్రజలను చైతన్యం చేసే ‘స్పీడ్’ అనే బాల కార్మిక సంస్థతో ఏర్పడిన పరిచయం, తనకు వారసత్వంగా వచ్చిన సాహిత్యాన్ని , తనలో ఉన్న కళను వెలికి తీసింది.

మీ కుటుంబం మీ ప్రాంతం మీ జీవన నేపథ్యం గురించి తెల్పండి.?

మాది ఉమ్మడి పాలమూరు జిల్లా ఇప్పుడు జోగులాంబ గద్వాల జిల్లాగా ఏర్పడింది. మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామము. మాది పూర్తిగా వ్యవసాయ కుటుంబం, వలసలతో జీవనం సాగిస్తూ గాసం ఉంటూ బత్కును నెట్టుకొచ్చిన కుటుంబం. మా కుటుంబంలో తొలితరం చదువుకున్నది మా అన్న నేను అంతకుముందు అక్షరం తాకని మనుష్యులే మా కుటుంబంలో బాల్యమంతా చెరువులు గుట్టలు పోలాలు తిరుగుతూ గడిపిన స్థితి కొద్దిగా ఊహ తెలిసిన అనంతరం బడి ఆర్థిక సమస్యలు సామాజిక అసమానతలు నా కండ్లముందర కదులుతుంటే లోపలొక దుఃఖపు జీవనది ప్రవహించేది. మాది రెండు జీవనదుల నడుమ ఉన్న నడిగడ్డ ప్రాంతం రెండు నదులు ప్రవహిస్తున్న కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ ఎడారిగానే ఉంటాయి. ఇక్కడ పెత్తందార్ల కులాల ఆరాచకాలు దొరల కాలపు వేదింపులకు దగ్గరగా ఉంటాయి.కావున ఈ ఎన్కబాటుకు ముఖ్య కారణం వలసలు విపరీతంగా కరువులు రావడం నిరక్షరాస్యత ఈ జీవన సంఘర్షణలు ప్రతీదీ నేను అనుభవించాను అందుకే ఇంతటి దుఃఖధార నా కవిత్వంలో తొంగిచూస్తుంది అంతరించిపోతున్న చేతివృత్తులపై ఆపతి పుస్తకం రాయడానికి కారణం ఏమిటి.?

ఈ నేలపై జీవజాలం నివసిస్తుంది అంటే దానికి కారణం చేతివృత్తినే ప్రధాన కారణం. మానవ నాగరికత పరిణామంలో మనిషి గుంపులుగా జీవించే దశలో ఒక్కొక్కరు ఒక్కో పనిని చేస్తూ చివరకు దానిలో ప్రావీణ్యత సాధించిన అనంతరం అదే చివరికీ కులంగా మారింది.ఇన్ని కోట్ల జీవులకు ఆహారం అందించిన చేతివృత్తులు ఈరోజు కనుమరుగైనాయి.వాటి విశిష్టమైన స్థానాన్ని భవిష్యత్తు కు గుర్తుండేటట్లు చేయడమే ఈ ఆపతి పుస్తకం.

ఆపతి పుస్తకం రాయడానికి మిమ్మల్ని ప్రేరేపించిన అంశాలేంటి?

నాది పూర్తిగా పల్లెజీవితం.కాబట్టి నా చుట్టూ సకల వృత్తుల వ్యవస్థ నా చుట్టూ రోజు కనిపించేది మా ఇంటి పక్కన వడ్ల ఆచారుల కుటుంబాలు ఉంటాయి నా చిన్నప్పుడు ఎప్పుడు పనిచేసేవారు కానీ ఎప్పుడైతే ట్రాక్టరు గ్రామ వ్యవసాయ రంగంలో అడుగుపెట్టిందో అప్పటినుండి వడ్ల ఆచారులకు క్రమంగా పనిలేకుండా పస్తులుండే రోజులొచ్చాయి.నాకు బాగా తెలిసిన వృత్తి వడ్లాచారి రాశా బాగా వచ్చింది.దీని తర్వాత చాలామంది మిత్రులు మా వృత్తి రాయండి అంటూ అటగటం మొదలైంది ఇలా రాసినదే ఆపతి పుస్తకం..

మీ కలం పేరు అవనిశ్రీ గా ఎంచుకోవడానికి గల కారణం?

అది సరిగ్గా 2013 జనవరి ఓ పత్రికకు కొన్ని కవితలు రాశాను కానీ ఒకతను నీకు కలం పేరు ఉందా అని అడిగాడు . నీ కవిత్వం బాగుంది ఓ కలంపేరు పెట్టుకో అన్నాడు.నాకు ఒక కల ఉండేది.నాకు కలంపేరు ఉంటే నాకు ఇష్టమైన తెలుగు భాషలో మొదటి అక్షరం అ ఉండాలి.నా పేరుముందు శ్రీ ఉండాలి అనీ ఆ ఆలోచన నుండే అవనిశ్రీ కలంపేరు పుట్టుకొచ్చింది.అమ్మ నా తరానికే అవని తరతరానిది కదా అందుకే ఈ పేరు పెట్టుకున్నను.

తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చిన దానిపై మీ స్పందన..?

చరిత్రలో ఫ్రెంచి విప్లవంలో కేవలం ఇద్దరు కళాకారులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలిచ్చింది ఆ తర్వాత ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమే కళాకారులు బుక్కబువ్వకు నోసుకోక ఆకలైన పాటనెత్తుకొని ఈ నేల విముక్తి కోసం ఆడిపాడారు కదా..అందుకే వారికి ఇవ్వాల్సిందే ఎందుకంటే కళాకారులకు పాటతప్ప ఇంకోటి తెలియదు కాకపోతే సరైన వారికి రాలేదనే విమర్శ ఉంది.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమయంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ జాకిర్ అలీ ఎస్ఐ నరేష్ కోరారు, తెలకపల్లిమండలంలోని రామగిరి వద్ద దుందుభి వాగులో తెలకపల్లి కల్వకుర్తి పట్టణాల మధ్య బుధవారం అధికారులు రాకపోకలు నిలిపివేశారు, వాహనదారులు పాఠశాలలు రాకపోకలు చేయకుండా ముళ్ళ కంపలు భారీకేడ్లు అమర్చారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు, పాత మిద్దెల్లో, పూరి గుడిసెలో ఉండే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు, వర్షాలు తగ్గిన తర్వాత దుందుభి వాగు నుంచి రాకపోకలు పునరుద్ధరించినట్టు తెలిపారు, తహసిల్దార్ జాకిర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీ ఓ వెంకటయ్య, ఆర్ఐ రామస్వామి , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలి.

### మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట, బోనాల పండగ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్లవారి పల్లి వంశీ, అల్లుడు కృష్ణ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్, యాదయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## తెలకపల్లి లో హ రూ గర్ తిరంగా ర్యాలీ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి పౌరుడిలో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ తీసి సమావేశం ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మంద చిన్నారెడ్డి, కో కన్వీనర్ బాబు సాగర్, నాయకులు రాజు, భాష మోని రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు ప్రజలు బానిస కాకూడదు.

### కమిషనర్ మహమ్మద్ షేక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాలకు ప్రజలు బానిస కాకూడదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో పుర సిబ్బందితో కలిసి పుర కమీషనర్ “మాదకద్రవ్యాల నిరోధకంపై” ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పుర కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నటువంటి ఎవరైనా అనుమానితులు ఉంటే వారి వివరాలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, ప్రతి పౌరుడు మాదకద్రవ్యాల నిషేధంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజకుమారి నోరి, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**మద్దూర్ మేజర్ న్యూస్:** పాఠశాల నిర్మాణ సివిల్ పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలో బాలికల హై స్కూల్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి డీఈఓ గోవిందరాజు ఎం. ఈ.ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు మండలాల పరిధిలో యుడైస్ డాటా వెంటనే అప్డేట్ చేయాలన్నారు. డ్రాప్ బాక్స్ లోనీ స్టూడెంట్స్ ఇంపోర్టు వెంటనే చేయాలన్నారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. కాడా క్రింద వెంటనే సివిన్యూ పనులు పూర్తి చేయాలని, అప్పర్ పర్సంటేజ్ పెంచి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్



**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ బుధవారం రేవల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తో వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులపై దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని రెవెన్యూ సిబ్బందిని సూచించారు. భూభారతి సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం రికార్డు రూమ్‌ను పరిశీలించి, అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లక్ష్మి దేవి, ఆర్ ఐ శంకర్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అప్రెంటిషిప్ ఫీజు తగ్గించండి - సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** వొకేషనల్ విద్యార్థులు తమ కోర్స్ పూర్తి అయ్యాక చేసే అప్రెంటిషిప్ ఎంట్రీ ఫీజు తగ్గించాలని సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్ అన్నారు. వొకేషనల్ విద్యార్థులు అప్రెంటిషిప్ ఫీజు 3000 చెల్లించలేరు అని.. ఇంత కు ముందు ఉన్న ఫీజు 1000 మాత్రమే సాధారణ ఫీజు మాత్రమే తీసుకోవాలి అని. వొకేషనల్ విద్యా ను అభ్యసించేది పేద విద్యార్థులు అని. సెలవుల్లో పని చేసుకొని చదువును కొనసాగించే విద్యార్థులు అని అలాంటి వారికి ఎక్కువ ఫీజు పెట్టడం దారుణంగా ఉందన్నారు అర్థిక ఇబ్బందిలో చదువును నెట్టుకొస్తున్న. వీరికి. ఎక్కువ ఫీజు తో విద్యార్థులు కట్టలేని స్థితి లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని. సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్ ఈ విషయమై సూపరిండెంట్ డాక్టర్ పీ. ఇందిరా ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## ఐజ బస్టాండ్ లో డబ్బు చెల్లించినా దుర్వాసన వస్తున్న మూత్రశాలలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐక్య పట్టణంలోని కొత్త బస్టాండ్ లో గత కొన్ని సంవత్సరాలుగా మూత్రశాల లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు కొద్దిగా ఊరట కలిగించిన విషయంలో డబ్బు చెల్లించే మూత్రశాల ను ఆర్టీసీ అధికారులు ఒక సంస్థతో ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం వారు ఆ మూత్రశాలను పట్టించుకోకపోవడంతో దుర్వాసన మరుగుదొడ్ల నుండి చుట్టుపక్కల ఉన్న షాప్ ల వరకు వచ్చి ప్రజలను అనేక రోగాలకు గురిచేస్తుంది. ఇదివరకు షాప్ లో యజమానులు ప్రజలు మూత్రశాలల సిబ్బందికి చెప్పినా వినకపోవడం పైగా ఎక్కువ అధిక వసూల్ కు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి చుట్టుపక్కల షాప్ వారికి కాక ప్రజలకు మేలు చేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణం బీజేపీ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో గాజుల పేట లో చిన్న పాటి వర్షం కు కాలాని చెరువు ను తలపించినది అక్కడకు వెళ్లి మొత్తం కాలనిలో తిరిగిన అనంతరం మీడియా తో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలువాగులు వంకలు చెరువును తలపిస్తున్న, రోడ్ లు, బిర్జ్ లు పూర్తిగా పాడైనా, సీడ్ పత్తి రైతులు సమస్యల వలయం లోఉన్న, 100 పడుకల హాస్పిటల్ లో అరకొర వైద్యం కి పరిమితం ఐన, తుమిల్ల (మల్లమ్మ కుంట )రిజర్వాయర్ పూర్తి కాక, చినోన్పల్లి లింక్ పూర్తి కాకా, నెట్టంపాడు 99 ప్యాకేజి పూర్తికాకా, వేముల దగ్గర ఆర్డీఎస్ లింక్ పూర్తి చేయక, ఇలా నియోజకవర్గలో ఎన్నో సమస్యలు ఉంటే అధికారులకు ఎన్నోసార్లు మోర పెట్టిన, ఫలితం సూన్యం అదేవిదంగా స్థానిక కాంగ్రెస్ నాయకులను అడిగితే మీరు మాకు ఓట్లు వేశారా? అని ఎద్దేవా చేస్తున్నారు. ఇక స్థానిక ఎమ్మెల్సీ.విషయానికి వస్తే 2004, 2009,2014, 2023 ,ఇలా 4 పర్యాయాలు వారిని వారు బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఆయన కేవలం హైదరాబాద్ కు లేదా అప్పుడు అప్పుడు కర్నూల్ లో ఉంటారు. కాని ప్రజల సమస్యలు ఏమాత్రం పాటించుకోరు ఫోన్ లిఫ్ట్ చేయరు కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రం ప్రజలు అవసరమా అని అన్నారు. ప్రజలు కష్టం లో ఉన్న సందర్భంగా మీరు రాకుంటే మీకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలి? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఓబీసీ మోర్చా అయిజ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, తెలుగు నర్సింలు, గడిగ రఘు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా-అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కొన్ని రోజులుగా జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణ, తుగభద్ర నదులు, చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఈ రోజు బీచుపల్లి పుష్కర ఘాట్ ను, మనో పాడ్ – అమరవాయి వాగు ను స్వయంగా సందర్శించి నీటి మట్టం, వరద ప్రవాహం ను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుట పై పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పుష్కర ఘాట్ ప్రాంతాలలో, జిల్లాలో అక్కడక్కడ రోడ్ల పై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద, నది తీరా లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రతల పై అధికారులకు పలు సూచనలు చేశారు. నది తీరా లోతట్టు గ్రామాలలో ప్రజలను అప్రమతం చెయ్యాలని, పుష్కర ఘాట్ దగ్గర భక్తులు, సందర్శకులు నదిలోకి వెళ్లకుండా ఫ్లెక్సీలు,సూచిక, హెచ్చరిక బోర్డ్స్, తగిన ఏర్పాట్లు చేసి పోలీస్ పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ మనో పాడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డ్స్ ను, సిబ్బంది విధులను పరిశీలించారు. ఆయా కేసుల లో శిక్షల శాతం పెంచడం, శాంతి భద్రతలు పర్యవేక్షణ, వర్షాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రతల పై ఎస్సై చంద్రకాంత్ కూ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సీఐ రవి బాబు, శాంతి నగర్ సీఐ టాటా బాబు, ఇటిక్యాల, మనో పాడ్ ఎస్సై లు రవి, చంద్రకాంత్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** నషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్, హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ( ఎన్ ఎం బి ఏ )ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా పరిధిలో మాదక ద్రవ్యల సరఫరా, దుర్వినియోగం పై పోలీస్ యంత్రాంగం పూర్తి నిఘా ఉంచిందని, గంజాయి అక్రమ రవాణా, సరఫరా, సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, పీడి యాక్టి అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు. ఎస్పీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్, ఆర్. ఐ వెంకటేష్, డీసీ అర్బీ ఎస్సై సుకూర్, ఎస్బి, డీసీ అర్బీ, ఐటీ, అడ్మినస్ట్రేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదం గుండెల్లో సింహ స్వప్నం




**పాలమూరు మేజర్ న్యూస్:** అమెరికన్ సామ్రాజ్యవాదం గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ ఫెడరల్ క్యాస్ట్రో అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పి మధు అన్నారు.బుధవారం క్యాస్ట్రో శతజయంతినీ ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరల్ కాస్ట్రో చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములుతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యూబా మాజీ అధ్యక్షులు ఫెడరేల్ క్యాస్ట్రో అమెరికాలో చదువుకునే సమయంలోనే క్యూబా స్వతంత్రం సాధించాలని కోరుకున్నాడని తెలిపారు. అమెరికాలో చదువుకునే క్యూబా విద్యార్థులు సంఘటితమై ఓడ ద్వారా క్యూబాకు చేరుకునే సమయంలో అమెరికా చేసిన దాడుల్లో సముద్రంలోనే చనిపోయారన్నారు. దాడుల్లో బయటపడిన ఫెడరల్ క్యాస్ట్రో, చేగువేరా యువకులు గెరిల్లా పోరాటం నిర్వహించి క్యూబా ను వలస పాలకుల నుండి విముక్తి గావించారని వివరించారు. ఫెడరల్ క్యాస్ట్ మరణించే వరకు అధ్యక్షునిగా ప్రభుత్వము అధికారంలో ఉందన్నారు.అనంతరం క్యాస్ట్రో తమ్ముడు ఇప్పుడు ఫెడరల్ మధురో అధ్యక్ష పదవిలో వున్నాడన్నారు. అమెరికా కుట్రలతో అనేక సార్లు క్యూబాను ఇబ్బందులకు గురిచేసిన అమెరికా ఆంక్షలకు తలవంచకుండా లాటిన్ అమెరికా దేశాల్లో మొత్తం సోషలిస్టు భావాలను నెలకొల్పిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, చంద్రకాంత్, రాజ్ కుమార్, జగన్, జిల్లా నాయకులు కమర్ అలీ, భరత్, హనుమంతు, వరద గాలి అన్న, ఆది విష్ణు, సయ్యద్ జంగిర్, భగవంతు, యాదయ్య, శివ లీల, ఉన్న ఖాదర్, నందు, సురేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో జీవితం నాశనం చేసుకోవద్దు - విద్యార్థులకు సూచించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ , మేజర్ న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం ఎం.వి.ఎస్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్రృకమం లో భాగంగా విద్యార్థిని,విద్యార్థులచే మొదట వేల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ కు అలవాటు పడితే అందులోనుంచి బయటికి రావడం చాలా సమయం పడుతుందని అన్నారు.కళాశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలు చురుగ్గా పని చేయాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని తమకు ఇష్టమైన రంగంలో ఉన్నత స్థానంలో నిలవాలని,ఇందుకు బాగా కష్టపడి చదవాలని అన్నారు.విద్యార్థులు బయట ప్రపంచంలో చెడు అలవాట్లకు డ్రగ్స్ కు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని అన్నారు.చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇలా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, ఎం.వి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి, ఎన్.సి.సి., ఎన్ ఎస్.ఎస్, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చెడు వేసనాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ వహించాలని ఎస్సై తిరుపాజి తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ముక్తభారత్ లో భాగంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి ప్రవర్తలతో ఉన్నప్పుడే భవిష్యత్తులో వారు అనుకున్నది సాధించవచ్చు అని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుంటానే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ సుజాత, పోలీసులు బాలు, శశి, కళాశాల లెక్చరర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో డి.సి.ఎం.ఎస్, మన గ్రోమోర్ సెంటర్ లను బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. రిజిస్టర్లను తనిఖీ చేసి, యూరియా లభ్యత, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా అందరి రైతులకు అందేటట్లు చూడాలని ఎమ్మార్పీ ని మించి అమ్మిన వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు. అలాగే వారు అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వీధి దీపాల ను ఏర్పాటు చేయించిన కర్రోళ్ల స్వప్న భాస్కర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో సామాజిక కార్యకర్త కర్రోళ్ల స్వప్న భాస్కర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని తన సొంత డబ్బులతో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు గత కొన్ని నెలలుగా రాంనగర్ కాలనీలో వీధి రైతు లేక అందాకారంలో ఉన్న విషయాన్ని పేపర్ల సామాజిక మాధ్యమాల్లో రావడంతో ఆయన స్పందించి వీధిలైట్లను ఏర్పాటు చేయించారు ఇందుకు ఆ కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పేద ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరం లోని శిల్పారామం లో మహబూబ్ నగర్ నగరానికి చెందిన 3340 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. భారత దేశం లో ఎక్కడా లేని విధంగా కేవలం మన తెలంగాణా రాష్ట్రం లోనే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజలు గతంలో మాదిరిగా సన్న బియ్యం కొనాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అంటేనే సంక్షేమం అనే విధంగా రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో ప్రజా ప్రభుత్వ పాలన ఉందన్నారు. ఇదే వేదికపై 1500 ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్దిదారులకు అందించామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడ బిడ్డలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. నర్సింహారెడ్డి ,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల అర్జీలను సత్వరం పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను జాప్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే వృద్ధుల,దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండో బుధవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. 19 మంది ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా మొదటి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సంబంధింత అధికారులతో సమస్యలు తప్పక పరిష్కారమవుతాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు, దివ్యాంగులు వివిధ సమస్యలపై అర్జీలను కలెక్టర్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ, డి. ఆర్. డి .ఏ అదనపు శారద, గృహ నిర్మాణ శాఖ పి డి. వైద్యం భాస్కర్, అర్బన్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఎన్ ఖీమ్యా నాయక్



**రేవల్లి(ఏదుల) మేజర్ న్యూస్ :** అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఎన్ ఖీమ్యా నాయక్ ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, సత్యసాయి ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు.అక్కడ అయన ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీల పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, తక్షణమే సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యాజమాన్యాలను ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం వల్ల ప్రభుత్వానికి, రైతులకు నష్టం జరుగుతుందని, సీఎంఆర్ డెలివరీలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన ఆయా రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారికి అప్పాజెప్పిన సీఎంఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలి ఎస్పీ రావుల గిరిధర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులు లక్ష్యంతో చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని వనపర్తి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ అన్నారు మండల పరిధిలోని పోలికే పహాడ్ గ్రామంలోనిఉన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ మంద తిరుపతి రెడ్డి రత్న కుమారి దంపతులు దాదాపు 80 వేల రూపాయలు విలువగల ఉచితంగా ఇస్తున్న బూట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను చక్కగా నేర్చుకొని జీవితంలో మంచి స్థానం పొందాలని సూచించారు లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ కుమార్ పాఠశాల హెచ్ఎం ఈశ్వర చారి ఉపాధ్యాయులు శంకర్ నాగేంద్రం కవిత స్వామి తేజేశ్వర్ రాజశేఖర్ సునీత ఈశ్వర్ తదితరులున్నారు.

## నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 4వ వార్డులో గల నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ దగ్గర గణేష్ నిమజ్జన ఏర్పాటును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం ఈ సందర్భంగా లక్కాకుల సతీష్ మాట్లాడుతూ గణేష్ పండుగ వస్తున్నందున నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.గణేష్ నిమజ్జనం సంబంధించినటువంటి ఏర్పాట్లలో కట్టపైన ముండ్ల చెట్లను, పిచ్చి మొక్కల తొలగించలి వీధిలైట్లు మంచినీటి సమస్య లేకుండా మెడికల్ సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బి వెంకటేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న కేజీబీవీ పాఠశాల



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రం సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాల పరిసరాలలో నీరు చేరి చేరవు లాగా మారింది. రేవల్లి గ్రమ చివారులో నూతనంగా నిర్మించి గత సంవత్సరం ప్రారంభించిన కేజీబీవీ పాఠశాల దిగువ ప్రాంతంలో నిర్మించడం వల్ల ప్రస్తుత వర్ష కాలంలో వర్షలు విరివిగా కురవడం వల్ల నీరు మొత్తం పాఠశాల ప్రహరీ లోకి వచ్చి చేరింది.నీటిలో విష పురుగులు (పాములు), తెళ్ళు, దోమలు వంటివి చేరి పాఠశాలలో ఉండే వారిని కాటు వేసే ప్రమాదం ఉన్నదని, దానితో పాఠశాల లో చదువు తున్న విద్యార్థినిలు భయందోళన చేదుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలా తల్లి తండ్రులు కోరుతున్నారు.

## సరళాసాగర్ ప్రాజెక్టు సైఫాన్లు ఓపెన్



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపురం మండల కేంద్రంలో నీ సరళా సాగర్ ప్రాజెక్టుకు గత కొన్ని రోజుల నుండి వర్షం పడడంతో పైన కల్వకుర్తి నుండి నీటి వరద రావడంతో ప్రపంచంలోనే ఆసియా ఖండం రెండో అతిపెద్దవైన ఆటోమేటిక్ సిస్టం సరళాసాగర్ ప్రాజెక్టు సైఫాన్ లు ఓపెన్ కావడంతో దిగువకు వరదనీరు ఉధృతంగా రెండు సైఫాన్లు ఒక్కో సైఫాన్ నుండి2300 క్యూసెక్కులు ప్రైమరీ సైఫన్ ద్వారా 500 క్యూసెక్కులు మొత్తం 5000క్యూసెక్కుల వరద నీరును దిగువకు విడుదల చేస్తుంది. ఆటోమేటిక్ సిస్టం సైఫాన్లు ఓపెన్ కావడంతో చుట్టుపక్కల ప్రజలు జలకలను సందర్శించడానికి బారులు తీశారు .మదనాపురం నుండి ఆత్మకూరు వైపుగా ఊక చెట్టు వాగుపై వరదనీరు వంతెన పైనుండి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చుట్టుపక్కల ఉండే పరిసర ప్రాంతాల ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని మదనాపురం తహసిల్దార్ జె కె మోహన్ దగ్గరుండి పరిశీలించి తెలిపారు.

## అత్యంత భారీ వర్షాలు ప్రజలు.. అప్రమత్తంగా ఉండాలి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎంఆర్ఓ, ఎస్సై,ఎంపిడిఓ,ఎంపిఓ, ఇరిగేషన్ అధికారులు,విద్యుత్ అధికారులు,పంచాయిత్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం, మూగజీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, మండలంలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాల్లో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు.

## ఉప్పు నుంతల మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమంలో భాగంగా ఉప్పు నుంతల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకులు జాతీయ జెండాను గౌరవప్రదంగా ఎగురవేసి, దేశభక్తి స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమం దేశ ఐక్యత, గౌరవాన్ని చాటడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల స్మృతులను సన్మానించే విధంగా నిర్వహించబడింది.'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం కింద ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, దేశ ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. "మన జెండా, మన గౌరవం ప్రతి ఇంటా, ప్రతి హృదయంలో త్రివర్ణం ఎగిరిపడేలా చేద్దాం!" అని వారు స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు పోతు గంటి రాములు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, మంగ్య నాయక్, బాలాజీ, నాయకులు సాంబయ్య, బిజెపి నాయకులు కుందేళ్ళ సైదులు యాదవ్, సురేందర్ రెడ్డి, మొగిలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్ లియాఫీ యూనియన్ ఎన్నిక.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఎల్ఐసి లియాఫీ యూనియన్ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రామ్ గోపాల్ రెడ్డి, సెక్రటరీగా తాళ్ల సురేష్ గౌడ్, ట్రెజరర్ గా కొమ్మగోని మధు, కన్వీనర్ గా కనుక సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా నిరంజన్ నాయక్, జర్నల్ సెక్రటరీగా కర్నే జంగయ్య, హైదరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కల్వకుర్తి లియాఫీ సీనియర్ నాయకులు తాళ్ల వెంకటయ్య,బాలస్వామి గౌడ్, శేఖర్ రెడ్డి, దస్తగిరి, జంపుల కృష్ణయ్య, తంగేళ్ల శ్రీశైలం,తిరుపతి నాయక్, నానూలాల్ నాయక్, తాటికొండ వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు. రానున్న 3 రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు... జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24/7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు. ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు: లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివాసం ఉండరాదు.

## భూభారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి..

**- రైస్ మిల్లర్ లు 2024 - 25 రబీ . ఖరీఫ్ సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే ప్రభుత్వానికి ఇవ్వాలి...**

**- జాయింట్ కలెక్టర్ కిమ్య నాయక్....**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ రేవల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులపై దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని రెవెన్యూ సిబ్బందిని సూచించారు. ముఖ్యంగా భూభారతి సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం రికార్డు రూమ్‌ను పరిశీలించి, అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని సూచించారు. రైస్ మిల్లుల పరిశీలన : తహసీల్దార్ కార్యాలయం సందర్శన అనంతరం అదనపు కలెక్టర్ రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్ మరియు సత్యసాయి ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు. ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీల పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, తక్షణమే సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యాజమాన్యాలను ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం వల్ల ప్రభుత్వానికి, రైతులకు నష్టం వాటిల్లి సీఎంఆర్ డెలివరీలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన సీఎంఆర్‌ను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం : రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్.,హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ యంబిఎ)ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం



**కోడేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశం ప్రకారం గౌరవ కమిషనర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కోడేరు నందు మాదకద్రవ్యాల నివారణ కొరకు అధ్యాపకులు, విద్యార్థినీ , విద్యార్థులు సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు మాట్లాడుతూ యువతే దేశానికి వెన్నెముక అని యువత సన్మార్గంలో పయనించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, కానీ కొందరు అక్రమ సంపాదనకై వక్రమార్గాలలో ఈ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. నేడు సమాజం లోని యువతను పెడదారిన పురిగొల్పుతున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని మరియు వాటిని అమ్మే వ్యక్తులను పసిగట్టి సంబంధిత ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు ఇచ్చిన సమాచారం సంబంధిత అధికారులు గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. మనుషుల అక్రమ రవాణా, మద్యపానం, తదితర మత్తు పానీయాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉంటూ, యువత క్రీడలలో సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించి మంచి జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ పద్మావతమ్మ, అధ్యాపకులు రమేష్, వెంకన్న ,రవి , బోజ్యా నాయక్, నాగుల్ మీరా, కార్యాలయ సిబ్బంది వంశీకృష్ణ , బాల నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్వాల పట్టణంలో తిరంగా ర్యాలీ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మరియు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డి.కె.అరుణ సూచన మేరకు కార్యక్రమం బీజేవైఎం కన్వీనర్ పాండు పటేల్ ఆధ్వర్యంలో ఎం ఎ ఎల్ డి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్. విద్యార్థులుతో కోట గుడి నుంచి తిరంగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యకక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు టపల రామాంజనేయులు పాల్గొని దేశ భక్తి పెంపోందించు కోవాలని, దేశ అభిరుద్ది కి విద్యార్థులు మూలం అని, అందరూ ప్రతి ఇంటిపై జెండా ఎగురు వెయ్యాలని కోరారు. ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్బోటే రవి, కార్యక్రమం కన్వీనర్ సమతా మధుగౌడ్, శ్యామ్ రావ్, బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా సాయి కుమార్ , ఏబీవీపీ సతీష్ , ఏబీవీపీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల బీమా పథకం కు దరఖాస్తు చేసుకున్న రైతులు - ఏ ఈ ఓ ఆంజనేయులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల గ్రామ క్లస్టర్ పరిధిలోని మన్నాపురం మరియు పారుచర్ల రెవెన్యూ శివారుల రైతులు రైతు భీమా 11-08-2025 నుండి 13-08-2025 వరకు మూడు రోజులు నమోదు చేసుకున్నారు. అలాగే గతంలో బీమా లో ఏమైనా తప్పులు ఉన్నవారు ఇప్పుడు సరి చేసుకోవడం జరిగింది రైతులు దురదృష్టవశాత్తు మరణిస్తే ఐదు లక్షల ఎక్స్ రేషియో కింద బీమా పథకము అమలు చేస్తున్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలనిఏ ఇ ఓ అవగాహన కల్పించారు. భీమా చేసుకున్న రైతులు హర్షం వ్యక్తం చేశారని ఏఈఓ ఆంజనేయులు అన్నారు.

## మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆఫీస్ బేరర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావనం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) నాలుగవ మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ అనగా శనివారం రోజు జరిగే ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, కోశాధికారి మహేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ,రవి కమిటీ సభ్యులు కేపీ నరసింహ ఆనంద్, పరశురామ్ పాల్గొన్నారు.

## డ్రోన్ రెక్కలు తగిలి ఇద్దరికీ గాయాలు కర్నూలు ఆస్పత్రికి తరలింపు



**ఐజ మేజర్ న్యూస్ :** పొలంలో పురుగుల మందు కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు డ్రోన్ రెక్కలు తగిలి ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని స్థానిక రైతులు తెలిపారు. మానవపాడు మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్ గ్రామంలో ఓరైతుకు చెందిన మొక్కజొన్న పంటకు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన అలీ బాబు (డ్రోన్ యజమాని ) డ్రోన్ సహాయంతో మందులు పిచికారి చేశాడు, ఆయనతోపాటు బొంకూరు గ్రామానికి చెందిన నాగన్న ను, ఆలీ బాబు కూలి కోసం వెంట తెచ్చుకున్నాడు. అయితే డ్రోను ను కిందకు దించే సమయంలో ప్రమాదవశత్తు నాగన్న కుడి చేతికి రెండు వేళ్ళు తెగడంతో పాటు తలకు గాయాలయ్యాయి. డ్రోన్ యజమాని అలీ బాబుకు స్వల్ప గాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు టెక్నాలజీని వాడుకోవాలి కానీ తగు జాగ్రత్తలతో వాడుకోవాలని ఈ ఘటన పై పలువురు విచారం వ్యక్తం చేశారు.

## నేరాల నిర్మూలనలో బాగంగానే కార్డెన్ సెర్చ్...

**- కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటే సమాచారం ఇవ్వండి.**

**- భారీ వర్షాలు వస్తున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలి.**

**- దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.**

**- నారాయణపేట డిఎస్పీ నల్లపు లింగయ్య..**



**కోస్గి మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణలో బాగంగానే కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నారాయణపేట డిఎస్పీ నల్లపు లింగయ్యతెలిపారు. బుధవారం కోస్గి మండల కేంద్రంలోని అట్కర్ వీధిలో తెల్లవారుజామున 06 గంటల నుండి 8 గంటల వరకు సుమారు 60 మంది పోలీసులు, అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా (కార్డెన్ సెర్చ్) కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సుమారు 250 ఇళ్లలో సోదాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి ఎవరైనా కొత్త వ్యక్తులు ఉన్నారా అని మరియు సరైన పత్రాలు లేని 56 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబందించిన అని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, చట్టపరమైన చర్యలుతీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.

ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు ఆయన అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు స్వచ్ఛందంగా సీసీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ గారు తెలిపారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.రాబోయే పండుగలను ప్రజలంతా కుల మతాలకతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.ప్రజల భద్రత పరిరక్షణ కోసం ఇలాంటి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్ఐ లు బాలరాజు, విజయ్ కుమార్, రాముడు, నవీద్, రమేష్, మహేశ్వరి, గాయత్రి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బృంగి ఆనంద్ కుమార్ ను విమర్శిస్తే ఖబర్దార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ను విమర్శిస్తే ఖబర్దార్ అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కల్వకుర్తిలోని కొంతమంది బిజెపి నాయకులు పనిగట్టుకొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేయడంపై బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, విలేకరుల సమావేశంలో నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, వెంకట్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, మబ్బు రామ రాజు, చిన్న, రవి, చిత్తారి శ్రీనివాసులు, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శ్యామ్ సుంధర్ రెడ్డి, సోఫి, ఆరిఫ్, దాస్య నాయక్, రేష్మ బేగం, రెహానా, తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన పి అక్షర.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విస్డం పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న పి.అక్షర అనే విద్యార్థిని ఫుట్ బాల్ ఛాంపియన్స్ సబ్ జూనియర్ బాలికల విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అక్షరను నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం శాలువాతో సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయి క్రీడాలో రాణించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. అక్షర జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల యజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## నాగర్ కర్నూల్ నాగనూలు మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు కు వెళ్లే రహదారిలో నాగర్ కర్నూల్ - నాగనూలు మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నాగర్ కర్నూల్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ నాగనూలు మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగును పరిశీలించిన సిపిఎం నాయకులు ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ నాగనూలు మధ్య భారీ వర్షాలు పడ్డప్పుడు చెరువు అలుగు పారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల కొల్లాపూర్ మరియు కోడేరు వనపర్తి జిల్లా కేంద్రంలో ని. రేవల్లి ప్రాంతాలకు వెళ్లే మార్గాలకు రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు ప్రతిరోజు వందలాదిమంది నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తు పోతు ఉంటారని ఆయన అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగనులు చెరువు అలుగు ఉదృతంగా పారడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారని ఆయన అన్నారు. నిన్న మధ్యాహ్నం సమయంలో అలుగుపారుతున్న సమయంలో ఒక యువకుడు బైక్ పై వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు చాలామంది రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని అలుగుదాటు తున్నారని ఆయన అన్నారు దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటికి రాష్ట్రంలో గాని మారు మూల ప్రాంతాలలో గాని అనేక ప్రాంతాలకు బ్రిడ్జిలు రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీసం రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎన్నో సందర్భాలలో ప్రజలు వినతులు ఇచ్చిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ నాగనూలు మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య మాజీ ఎంపిటిసి ఏ యాదయ్య నాయకులు కురుమయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను అల్లుకున్న చెట్ల తీగలు:



**మల్దకల్ మెజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, ప్రధాన రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. వర్షాలు ప్రతిరోజు కురుస్తుండడంతో ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, ఇతర మొక్కల తీగలు ఏపుగా అల్లుకున్నాయి. ప్రజలు, కాలనీ వాసులు వివిధ పనుల నిమిత్తం ఈ ట్రాన్స్ ఫార్మర్ పక్కనే రాకపోకలు సాగిస్తున్నారు. మొక్కలకు విద్యుత్తు సరఫరా అయ్యి ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు. స్థానిక ప్రజలు హై టెన్షన్ వైర్లు మనిషిని తాకే ఎత్తులో ఉండడంతో అటువైపు వెళ్లే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రతలు తీసుకోవాలి. పశువైద్య అధికారి నాగరాజ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులతో పశువుల పట్ల జాగ్రతలు తీసుకోవాలని పశువైద్య అధికారి డాక్టర్ నాగరాజ్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని రైతులు పశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు, వరదలు వచ్చినప్పుడు పశువులను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు, నదులకు వరద ప్రభావిత ప్రాంతాలకు రైతులు దూరంగా ఉండాలన్నారు, ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు రైతులు, పశువులు గాని చెట్ల కింద ఉండకూడదన్నారు, ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు రైతుల దగ్గర ఉన్న సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకోవాలని సూచించారు, విద్యుత్ స్తంభాలు, తీగల కు దూరంగా ఉండాలని పశు వైద్య అధికారి నాగరాజు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## డ్రగ్స్ మ హమ్మరి ని నిర్మూలించాలని ప్రతిజ్ఞ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అధ్యాపకులు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేశారు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం మారకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశానుసారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం వెంకటరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేషయ్య శ్రీధర్ అనిల్ సోమయ్య అమూల్య తదితరులున్నారు.

## కేజీబీవీ, పిహెచ్సిలను ఆకస్మిక తనిఖీ చేసిన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి సునీత,ఎంపీడీవో జయరాం నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె కేజీబీవీ పాఠశాలలో వంట సామాన్లు భద్రపరిచే గదిని,వంటగదిని,విద్యార్థులకు అందిస్తున్నటువంటి ఆహార పదార్థాలను స్వయంగా భుజించి,పాఠశాల లైబ్రరీని,విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను,పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని,సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని,పాఠశాల ప్రత్యేక అధికారి మాధవికి సూచనలు చేస్తూ,విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు.మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహమును పరిశీలించి,తదనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు,ఆస్పత్రికి సంబంధించిన రికార్డులను,రోగులకు అందిస్తున్నటువంటి సేవలను రోగులతో ప్రత్యేకంగా మాట్లాడి తెలుసుకున్నారు,ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను,మందుల గదిని,పరిసర ప్రాంతాలను పరిశీలించి,వైద్య కేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్యా నాయక్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ రాఘవేందర్,కేజీబీవీ పాఠశాల సిబ్బంది,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డిపల్లిలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామంలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి.ఇటీవల అండర్ డ్రైనేజ్ పనులు చేపట్టి మట్టిని సరిగ్గా తొలగించక పోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి చిత్తడిగా తయారయ్యాయి.ఈ దారులగుండా నడవాలంటే, ద్విచక్రవాహనంపై వెళితే జారిపడుతున్నారని,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.ఈ రోడ్లను త్వరగా బాగు చేయాలని,స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పెద్దమందడి గ్రంథాలయం లో అందుబాటులో కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్స్




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి శాఖ గ్రంథాలయం లో పోటీ పరీక్షలకు ఉపయోగపడే తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కరెంట్ అఫైర్స్ పుస్తకాలు దాదాపు 12 రకాలవి గత జనవరి నుండి ప్రతినెలా హైదరాబాద్ నుండి తీసుకువచ్చి ప్రసన్న కుమార్ రెడ్డి అందుబాటులో ఉంచుతున్నారు.రాబోయే పోటీ పరీక్షల దృష్ట్యా గ్రామ యువకులు, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎన్నో విజయాలు సాధించాలని,విజయవంతం కావాలని కోరారు.

## విజయవంతంగా కొనసాగుతున్న 3వ విడత మెగా సర్జికల్ క్యాంప్. ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మూడో విడత మెగా సర్జికల్ క్యాంప్ వివిధవంతంగా కొనసాగుతోందని, ఈ సర్జికల్ క్యాంపులో భాగంగా బుధవారం 80 మందికి ఆపరేషన్లు చేయడం జరిగిందని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆగస్టు చివరివరకు మెగా సర్జికల్ క్యాంపు కొనసాగుతుందనిఅచ్చంపేట నల్లమల్ల ప్రాంత ప్రజలు ఇంకా ఎవరైనా పేర్లు నమోదు చేసుకొని వారు ఉంటే నమోదు చేసుకొని ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. బుధవారం నాటికి152 మందికి శాస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని,ఈయొక్క మెగా సర్జికల్ క్యాంపుకు విజయవంతంగా నిర్వహిస్తున్న సహకరిస్తున్న సూపర్డెంట్ డాక్టర్ ప్రభు , డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, డాక్టర్ ప్రదీప్, మహేష్ ,స్టాఫ్ నర్స్, థియేటర్ అసిస్టెంట్లు , పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో జోన్ నుండి రెడ్ జోన్ లోకి వనపర్తి జిల్లా... ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.... జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న మూడు రోజులు వనపర్తి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం..అధికారులు మూడు రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ అధికారులను అప్రమత్తం చేశారు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో 24/7 కంట్రోల్ రూమ్ నం 08545-220351/233525 ఏర్పాటు.ఎక్కడైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనపురం మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే జియంఆర్ మదనాపురం ఊక చెట్టు వాగు, పెద్ద వాగుల వరద ప్రవాహం, ప్రస్తుత పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జియంఆర్ సరళసాగర్ కు వరద పెరిగి ఆటోమేటిక్ సైఫన్లు తెరుచుకోవడం తో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నేడు అర్ధరాత్రి లేదా రేపటికి పూర్తిస్థాయిలో సరళసాగర్ ప్రాజెక్టు సైఫాన్లు మళ్లీ ఓపెన్ అయ్యే అవకాశం ఉన్నందున సరళాసాగర్ పరిసర గ్రామాల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని సూచించి, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా




**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ ప్రాంగణంలో బుధవారం మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు,చార్ట్లు, నమూనాలు, ఆటలు, పజిల్స్ , ఇతర చేతితో తయారు చేసిన ఉపకరణాలు మేళా లో ప్రదర్శించారు. ఈ మేళాను అందరిని ఎంతో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి మురళీధర్ రెడ్డి, నిజాముద్దీన్ ,పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి,కృష్ణ పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షులు డీ.శేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మలు కాల్చడం కాదు అభివృద్ధిపై కాంగ్రెస్ బహిరంగ చర్చకు రావాలి :



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం శవయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం శవయాత్ర కార్యక్రమం చేపట్టగా అకారణంగా అక్రమంగా జిల్లా పోలీసు శాఖ పెద్ద ఎత్తున బిజెపి జిల్లా ఆఫీసు పై దాడి చేసి ఆఫీసుకు తాళం వేసి కార్యకర్తలను చెల్లాచెదురు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి స్థానిక రాజీవ్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ సోమవారం వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మకు శవయాత్ర,దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రిగా 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ ని ప్రతిపక్ష నేతలు అభిమానించడం నచ్చని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ పన్నిన కుట్రలో భాగంగా రాష్ట్ర పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడం దేశద్రోహ చర్య కిందికి వస్తుందని కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ఓట్ల చోరీ ఈవీఎం లేదా వనపర్తి అభివృద్ధి ఏదైనా బహిరంగ చర్చకు రావాలని వనపర్తి రాజకీయాల్లో శాంతిభద్రతల సమస్యలు నాయకుల మధ్య గ్రూపు తగాదాలు గతంలో లేవని కానీ నేడు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరిన కొత్త బిచ్చగాళ్లు నాయకుల మధ్య పార్టీల మధ్య తగవులు పెట్టడానికి చూస్తున్నారని మీరు దిష్టిబొమ్మల దగ్ధం చేయవచ్చు బీజేపీ తలుచుకుంటే మీ ఇంటి ముందు వచ్చి మీతో బాహాబాహీకి కూడా సిద్ధంగా ఉంటుందని విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. సోమవారం జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ స్పందించి సాక్షాత్తు ప్రధానమంత్రి దిష్టిబొమ్మకు జిల్లా కేంద్రంలో అర్థ కిలోమీటర్ పొడవున శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారని, ఆధునిక టెక్నాలజీలో సీసీ కెమెరాల ద్వారా జిల్లా వ్యాప్తంగా జరిగే సంఘటనలను కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించే పోలీసు డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుండి అత్యంత రద్దీగా ఉండే రాజీవ్ చౌరస్తా వరకు శవయాత్ర నిర్వహిస్తుంటే దానిని ఆపకపోవడం ఇంటెలిజెన్స్ వ్యవస్థ వైఫల్యమేనని జరిగిన వ్యవహారంపై సుమోటోగా ఎస్.పి విచారణ జరిపించి బాధ్యులపై బాధ్యులను శిక్షించాలని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులపై దేశ ద్రోహం కింద కేసులు పెట్టి జైలుకు పంపించాలని లేని పక్షంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్. రామచంద్ర రావు సలహాలు సూచనలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు న్యాయస్థానాలలో ఫిర్యాదులు చేసి దిష్టిబొమ్మ దగ్ధం కేసులో నిందితులకు శిక్షపడే దాక పోరాటం చేస్తామని తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ కోశాధికారి భాసెట్టి శీను మోర్చాల రాష్ట్ర నాయకులు కదిరే మధు అలివేలమ్మ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ అధికార ప్రతినిధులు పెద్ది రాజు గ గజరాజుల తిరుమలేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ కాటమోని కృష్ణ గౌడ్ డి.నారాయణ,దారపోగు సుబ్రహ్మణ్యం,జంగం సురేందర్,వెంకటేష్ నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్,నల్లపోతుల అరవింద్,ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్, కోశాధికారి కూన శ్రీకాంత్,కార్యదర్శులు కడమంచి శివ,అశ్విని పవన్, కే చంద్రశేఖర్ ,గోవింద్, చిన్న రాయుడు,యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు,ఎస్సీ మార్చ పట్టణ అధ్యక్షుడు అగపోగు చాణిక్య, మండల రాఘవేందర్,పుష్పక్ యాదవ్, యుగంధర్ సాగర్, సూర్యవంశం శీను,బొడ్డుపల్లి కొండన్న, మహేష్ గౌడ్,కత్రావతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల ప్రజలు కురుస్తున్న భారీ వర్షాల నుంచి జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి రాములు సూచించారు. ఎడ తెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దోమల సంఖ్య పెరిగి ప్రజలకు మలేరియా ,టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయని ఆయన అన్నారు. దీనికి పరిహారంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని ఇంటి చుట్టూ పరిసరాలలో నీటిని నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ స్తంభాలకి దగ్గరగా ఉండకూడదని, పొంగిపొర్లుతున్న వాగులను ఎటువంటి ఆధారం లేకుండా దాటే ప్రయత్నాలు చేయవద్దని అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రాకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా, మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో, ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం, మన దేశభక్తిని చాటుకుందామని బిజెపి అచ్చంపేట మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి పిలుపునిచ్చారు. భారత్ మాతాకి జై జయహో భారత్ అంటూ హోరెత్తిన దేశభక్తి నినాదాలతో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండాలు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో పిల్లలు, పెద్దలు, యువతీయువకులు.. రాజకీయ నాయకులు, కార్యకర్తలు. మద్దతుగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ కుమార్ , మరియు గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం, బూత్ కమిటీ అధ్యక్షులు సీతారాం, తిరుపతయ్య ,రమేష్ నాయక్ ,మల్లేష్ టక్యనాయక్ , లాలు నాయక్ దశరతం నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్ల పంపిణి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్వకుర్తి నందు బుధవారం క్షయ వ్యాధిగ్రస్థులకు నాట్కో స్వచంద సంస్థ సహకారం తో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భీమా నాయక్ చేతుల మీదుగా పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా భీమా నాయక్ మాట్లాడుతూ వంద రోజుల టిబి ముక్త భారత కార్యక్రమంలో భాగంగా పోషణ కిట్లను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాట్కో సిబ్బంది డాక్టర్ రమణ రెడ్డి, మదన్ కుమార్, క్లస్టర్ సి హెచ్ ఓ శ్రీనివాస్, డి పి ఎం ఓ చంద్ర శేఖర్ ఆజాద్, డి ఈ ఓ సత్యనారాయణ, ఎస్ టి ఎస్ గౌరి కుమార్, పర్యవేక్షలు శ్రీనివాస్, వెంకట్ రాములు, బాలాజీ సింగ్, హెల్త్ అసిస్టెంట్లు రాంచంద్ర రెడ్డి, చంద్ర శేఖర్, మోహన్, గోవర్ధన్ పారామెడికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో మంగళవారం తోకల వెంకటయ్య మృతి చెందడంతో మాజీ జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ సంతాపం తెలిపి రూ. 5000 లు ఆర్థిక సాయం స్థానిక పెద్దల ద్వారా అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేసిన వారిలో తిమ్మాపురం రాఘవేందర్, పిల్లి కొండన్న, వెంకటయ్య, రమేష్,నాగరాజు, జంగం యాదయ్య తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. సిపిఎం డిమాండ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, ఏపీ, మల్లయ్య, పరుశురాములు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ 7,8 వార్డులలో ప్రజల సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పర్యటించారు, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పారదర్శకంగా జరగలేదని వారు పేర్కొన్నారు, నిజమైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపించి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జగన్, చంద్రయ్య కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ స్కూలుకు ఎంపిక సిద్ధార్థ మోడల్ స్కూల్ చిన్నారి



**తెలకపల్లిమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిద్ధార్థ మోడల్ స్కూల్ మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్ వైష్ణవి హకీంపేట్ స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికైంది, రాష్ట్రస్థాయి ప్రవేశ పోటీ పరీక్షలో పాల్గొని విద్యార్థిని ఐదవ ర్యాంకు సాధించింది, స్పోర్ట్స్ స్కూల్లో నాలుగవ తరగతిలో చేరినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, విద్యార్థిని ప్రిన్సిపాల్ శివ ప్రసాద్,ఉపాధ్యాయులు అభినందించారు.

# చేపల వేటలో సరదా క్షణాలు – ప్రజలతో మమేకమైన మంత్రి

### - కేసరి సముద్రంలో వల విసిరి చేపలు పట్టిన జూపల్లి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ని కేసరి సముద్రం దగ్గర బుధవారం చేపల వేట స్థలం దగ్గర ఆగిన మంత్రి వ్యాపారుల సమస్యలు విన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తరువాత మంత్రి జూపల్లి తిరుగు ప్రయాణంలో ఉండగా, నాగర్‌కర్నూల్ పట్టణ పురపాలక పరిధిలోని కేసరి సముద్రం వద్ద కొంతమంది యువకులు గాలాలతో కూర్చుని చేపలు పడుతుండటం మంత్రి దృష్టిని ఆకర్షించింది. కాసేపు వాహనం ఆపించి వారివద్దకు వెళ్లి చేపలు పడే విధానం, పట్టిన చేపల పరిమాణం, ఈ కాలంలో చేపల లభ్యత వంటి విషయాల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. ఆ తర్వాత ఆసక్తితో తానే స్వయంగా గాలంతో పాటు వలను కూడా విసిరి నీటిలో వేసి మంత్రి కూడా చేపలు పట్టే ప్రయత్నం చేశారు. ఇది చూసిన యువకులు, అక్కడ ఉన్న స్థానికులు ఆనందంగా హర్షం వ్యక్తం చేశారు. తరువాత మంత్రి జూపల్లి కృష్ణారావు అక్కడే చెరువు కట్టపై చేపలు అమ్ముకుంటున్న వ్యాపారులను కలసి వారి జీవనోపాధి, చేపల ధరలు, మార్కెట్‌లో డిమాండ్, వేట సమయంలో ఎదురయ్యే సమస్యల గురించి చర్చించారు. వ్యాపారులు తమ అనుభవాలు, సవాళ్లు వివరించగా, మంత్రి జూపల్లి వాటిని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంలో స్థానిక ప్రజలతో మమేకమై, సాధారణ జీవనశైలిని అనుభవిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కొంత సమయం గడిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న సిపూర్ కల్వాల్ వాగు....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో తుఫాన్ అల్పపీడనం ప్రభావంతో మండల వ్యాప్తంగా మూడు రోజులుగా భారీ వర్షం దంచి కొడుతుంది. నర్వ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కురిసిన భారీ వర్షానికి వివిధ గ్రామాలలో వాగులు వంకలు పొంగి పోరళి ఉరకలు పెట్టాయి. చెరువులు కుంటలు నిండుకుండల మారి, అలుగులు పారడంతో జనజీవనం పూర్తిగ స్తంభించిపోయింది. కల్వల్ పెద్ద చెరువు భారీ వర్షాల కారణంగా నిండుకుండలా మరి అలుగు పారుతుండడంతో సిపూర్, కల్వాల్ గ్రామాల మధ్యన ఉన్న రహదారి మునిగి ఏరులై పారుతుంది. సిపూర్ గ్రామం జలదిగ్బంధంలో ఉన్నట్టుగా మారింది. అటు కల్వాల్ గ్రామానికి వెళ్లలేక ఇటు నర్వ మండలానికి వెళ్లలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపూర్ గ్రామ సమీపంలో ఉన్న కల్వాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, వివిధ గ్రామాల విద్యార్థులు, ముష్టిపల్లి, కొండ దొడ్డి, సత్యారం, కల్వాల్, భూత్పూర్, గ్రామాల నుండి రెండు గ్రామాల మధ్య ఉన్న వంతెన పై విద్యార్థులు చదువుకోవడానికి రావాల్సిందే. కానీ మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా రెండు గ్రామాల మధ్యలో ఉన్న వాగు పొంగిపొర్లుతుండడంతో విద్యార్థులు పాఠశాలకు రావడానికి అంతరాయం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కల్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ వంతెనకు సమీపంలో ఉండడంతో విద్యార్థులకు పాఠశాలకు రావడానికి అంతరాయంగా మారింది అని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు స్కూల్ విద్యార్థులు రహదారిపై నిరు పారడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగి భయాందోళనకు గురవుతున్నారని, ప్రభుత్వం మరియు అధికారులు, మంత్రి డాక్టర్ వాటికి శ్రీహరి ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నూతనంగా వంతెనను నిర్మించి సమస్యను పరిష్కరించాలని, ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈశ్వర్ మహారాజ్ డిమాండ్ చేశారు.ప్రజలు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాతావరణ శాఖ వర్షాలు ఇంకా నాలుగు రోజులు ఉన్నాయని తెల్పడంతో ప్రజలు రైతులు అయోమయానికి గురవుతున్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని తిరంగా ర్యాలీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో విద్యార్థులచే తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధన్నోజు నరేష్ చారి హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ప్రతి భారతీయుడు భారతదేశ ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటుకోవాలన్నారు, దేశ ప్రజలందరూ సంఘటితంగా ఐక్యంగా ఉన్నప్పుడే భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నర్సింహా, పాలకూర్ల రవిగౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగివివేకానంద, కొల్లూరి శ్రీధర్, అభిగౌడ్, నరేష్ గౌడ్, నాపశివ, లక్ష్మి నరసింహ, వాకిటి శ్రీకాంత్, ఏబీవీపీ నాయకులు ప్రశాంత్ యాదవ్, విద్యార్థిని విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్



**లింగాల, మేజర్ న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా, మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో, ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి మన దేశభక్తిని చాటుకుందామని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. ప్రజలలో దేశభక్తిని పెంపొందించుటకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఘర్ ఘర్ తిరంగా యాత్ర లో భాగంగా బుధవారం లింగాలలో ప్రధాన రహదారులకుండా విద్యార్థులు యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ గారు, సాయిసాగర్ , సైదులు, శ్రీకాంత్, కిషోర్, రాకేష్, గణేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757